జ్ఞానోదయం

వి. యస్. చెన్నూరి

ఎత్తార్థితం యూవత్తూ తగ లేసి బియ్యే పట్టా పుచ్చుకుని, పొట్టచేతపుచ్చుకుని వూరూరా తిరిగి, విఫలంకాగా, విసిగి వేసారి చివరికి బ్రతుకు మీదే రోతబుట్టిన యువకుడొకడు, పిచ్చి పిచ్చిగా ఆలోచిం చుకుంటూ, తలొంచుకు, వొంటరిగా, వూరి వెలుపల రాచబాటమీద నడుస్తున్నాడు రైలు కట్టవేపు.

మానవుడై పుట్టిం తరువాత యెలాగో బ్రతకాలి. బ్రతకాలంటే ప్రపంచంలో డబ్బు కావాలి. డబ్బు కావాలంటే యేదో ఒకటి చెయ్యాలి అయితే-ఏం చెయ్యాలి? ఉద్యోగంచేద్దామంటే యిచ్చేవాళ్లు లేరు. వ్యాపారంచేద్దామంటే పెట్టుబడి లేదు. కూలిపని చేసుకుందామంటే వొంట్లో బలం లేదు. వాలాంటివాళ్ళేలా బ్రతకాలి? జవాబు లభించడంలేదు. యువకుడు ఆలోచించుకుంటూ తలొంచుకు నడుస్తున్నాడు.

"ఆగు!"—ఎవరికో గొంతుక గర్జించింది. యువకుడు వినిపించుకోలేదు. దీర్ఘంగా ఆలోచిస్తూ తలొంచుకు నడుస్తున్నాడు.

"నిన్నే! పిలుస్తుంటే వినిపించడంలేదూ"—గొంతుక మళ్ళీ గర్జించింది

ఈసారి యువకుడు తిరిగి చూచాడు. తిరిగిచూడక తప్పిందికాదు.

ఈనిర్జన ప్రదేశంలో—చీమ చిటుక్కుమన్నా వినిపించే యీ నిశ్శబ్ద వాతావరణంలో—యేవిటిశబ్ద!

యువకుడు ఆలోచనా ప్రపంచంలోంచి అసలు ప్రపంచంలోకి దిగాడు.

కొట్లనీడలోంచి పీఠ యంకరాకారం ప్రత్యక్షమైంది. చివికి చిప్పరించుకున్నతల, పెరిగినగడ్డం, మాసిన బట్టలు, సల్లగా, బక్కబలచగా, పొడుగాటి విగ్రహం! కళ్ళు విస్ఫుటకణికలకుమల్లే మండుతున్నయ్. యువకుడి వొళ్ళు ఝల్లుమనలేదు. గుండెలు జారిపోలేదు.

మామూలుగా గుడ్లప్పగించి చూస్తూ నుంచుండి పోయాడు.

ఆకారం దగ్గరికి జరిగి, కళ్ళల్లోకి గుచ్చి చూస్తూ అడుగుతోంది.

"నిదగ్గ రేముండో తీసి గబ్బిచిప్పన యిలా పడెయ్, ఊ—ఆలస్యంచెయ్యకు"—హుంకరించింది. "ఎందుకు?"—యువకుడు నిర్లక్ష్యంగా, ఎక్కడో చూస్తూ ఎదురు ప్రశ్న వేశాడు.

ఆకారం చలించింది.

"ఎందుకా?"—దిక్కులు పిక్కటిల్లేలా వికటాట్టహాసంచేసింది.

"ఎందుకో చెప్పాలా?"—పళ్ళు పటపటలాడిస్తూ ఝుల్లుంచి యేదో పైకిలాగింది.

"ఇదేమిటో చూచావా?"

ఆకారంచేతిలోంచి ఆగాలిలో కదిరిన కత్తి కాస్తూ రేపక విద్యుద్దీపకాంతిలో తళతళలాడింది.

"చెప్పినట్టు చెయ్యకపోతే ప్రాణంమీద ఆశవొదులుకోవలసి వొస్తుంది జాగ్రత్త!"

యువకుడి వొళ్ళు ఝల్లుమనలేదు. గుండెలు జారిపోలేదు. కాని, యేదో, బుర్రలో తళుక్కున మెరిసింది! తెచ్చుకున్న వుత్సాహంతో ముందుకి జరిగి అడిగాడు.

"ఒక్కపోటుతో చంపెయ్యగలవా?"

ఆకారం తెల్లబోయింది.

"వేళాకోళమా?"

"కాదు నిజం!"

యువకుడి ముఖం గంభీరంగా మారిపోయింది. మరి కాస్త ముందుకు జరుగుతూ—"ఊఁ—కానీ, సరిగ్గా వొక్కపోటుతో ప్రాణం ఎగిరిపోవాలి. ఊఁ—ఆలస్యం చెయ్యకు!"

యువకుడి గొంతులో సింహాలు గర్జించినై—కళ్లల్లో అగ్నిపర్వతాలు పగిలినై.

ఆకారం హడలిపోయింది. ఆకులా గజగజ వొణికిపోయింది. కాలు వెనక్కి వేసింది. అటూఇటూ చూచి, గబుక్కున తిరిగి పరుగు లంకించుకుంది.

యువకుడికేమీ అర్థంకాలేదు. క్షణం ఆలోచించి, ఆకారాన్ని వెంబడించాడు. ఆకారం యింకా జోరుగా పరుగెత్తుతోంది. ఒణికేచేతిలోంచి కత్తి జారిపడింది ఇసకలో.

యువకుడు ఆగి, ఒంగి, కత్తిని చేతికి తీసుకున్నాడు.

అతని ఆశ్చర్యానికి అంతు లేదు.

అసలది కత్తికాదు!

పీనాకేకు ముక్క!

"ఇదేవిటి? — యీ రేకు ముక్కతో ప్రాణం తియ్యడమెలా?" - అనుకున్నాడు.

వెంటనే తన సందేహానికి తూకే సమాధానం చెప్పింది. అవును, అతని కాళ్ళకలసింది ప్రాణాలు కావు. డబ్బు! — బ్రతకడానికి డబ్బు!! మానవుడై పుట్టింతర్వాత ఎలాగో బ్రతకాలి, బ్రతకాలంటే డబ్బు కావాలి. డబ్బు కావాలంటే ఏదో ఒకటి చెయ్యాలి కానీ ... కానీ ... ఇదేవిటి? ఇదీ ఒక బ్రతుకే!

ఈ బ్రతుక్కంటే చావు నయం కాదూ!

అవును—చావే నయం!

తననిర్ణయమే సబబుగా కనిపించింది.

తలొంచుకు, దీర్ఘంగా ఆలోచించుకుంటూ, ముందుకంటే వేగంగా నడుస్తున్నాడు.

'వెనకటికోసక్క నీలాగే, ఎగిరెగిరి, ఎంతకీ ద్రాక్షపళ్ళు గుత్తి అందకపోయేసరికి ఛీ! ఛీ! వెధవద్రాక్షపళ్లు పుల్లగా వుంటయ్. ఎవరికొక్కావాలి?—అన్నదట. అలా వుంది నీకథ"—ఎవరో నీపుణ కొరడాతో ఛెళ్ళు మనిపించినట్టయింది. యువకుడు టక్కున ఆగి—"ఏవిటే అంతేనా?—అని ప్రశ్నించుకున్నాడు.

"కాకి! దచ్చి పొడిచేసేటి! అత్మహత్యా పిరికివాడి లక్షణం!" — జవాబు లభించింది.

యువకుడు సిగ్గుతో తలవంచుకున్నాడు.

"అవును బ్రతకదలచుకుంటే ఎన్నిమార్గాల్లేవు?—ఇంతమంది బ్రతగ్గా నే నొకణ్ణే బ్రతకలేకపోతానా, నా పిచ్చిగానీ!" — అనుకున్నాడు.

యువకుడి బుర్రలో ఆశాలతలు చిగురించినై

ముఖంలో సంతోషరేఖలు మెరిసినై.

"అవును జీవితం ఎంత అమూల్యమైంది!"- అనుకున్నాడు.

గబుక్కున వెనక్కి తిరిగి నడవసాగాడు. ఈదఫా తలొంచుకు కాదు, ధీమాగా తలెత్తుకు. ★

సుందర భారత యాత్ర

నవోజ్వల భారతదేశ రామణీయకత చదవండి! చూడండి!!

కన్యాకుమారి మొదలు కాశ్మీరువరకు నలుదిశలుగల వందలాది క్షేత్రములు నదీనదములు, చారిత్రక నగరములు, శిల్ప విశేషములతో 280 చిత్రపటములతో, మార్గదర్శకమగు దేశపటముతో సర్వజన సులభశైలిలో రచింపబడినది. 770 పే. వెల రు. 4-0-0 పోస్టేజి 1-4-0

సాధన గ్రంథ మండలి, తెనాలి.